# భక్తులకు సర్వ ప్రాప్తులు ఇచ్చే సాధనం - ఇచ్ఛామాత్రం అవిద్యా స్థితి ....31-1-77

సాక్షాత్ బాబా సమానంగా సదా సాక్షాత్కార మూర్తులుగా, సర్వాత్మల కోరికలను సంపన్నం చేసే, సదా స్వయం యొక్క భాగ్యాన్ని మహిమ చేసుకునే, దాత సమానంగా సదా ఇచ్చేటువంటి మహాదాని, వరదాని పిల్లలతో బాబా మాట్లాడుతున్నారు -

స్వయాన్ని ఉన్నతోన్నతమైన అధికారం కలిగినవారిగా భావిస్తున్నారా? మీ పవిత్రత యొక్క వ్యక్తిత్వాన్ని తెలుసుకుంటున్నారా? బాబా ద్వారా మీ అవినాశి ఆస్తిని పొంది సంపన్నంగా అనుభవం చేసుకుంటున్నారా? ఈ పాత ప్రపంచంలో హద్దు చదువు మరియు హద్దు పదవి యొక్క అల్పకాలిక అధికారాలకు అధికారిగా భావిస్తారు దాని ముందు మీ సర్వశక్తివంతుని అధికారం అనంతమైనది మరియు అవినాశి. సదా ఈ అధికారంలో ఉంటూ ప్రతి కర్మ చేస్తున్నారా? బాప్‌దాదా ప్రతి బిడ్డను అనంతమైన యజమానిగా తయారు చేస్తున్నారు.అనంతమైన యజమాని స్థితిలో అనంతమైన సంతోషం ఉంటుంది. మీ సంతోషం యొక్క ఖజానా గురించి తెలుసుకుంటున్నారు కదా? బాబా పిల్లల భాగ్యరేఖలు చూసి శ్రేష్ట భాగ్యాన్ని తయారుచేసుకునేవారు కోట్లలో కొద్దిమందే అని సంతోషిస్తున్నారు.

బాబా పిల్లలను చూసి ఎక్కువగా సంతోషిస్తారా లేక పిల్లలు మీ భాగ్యాన్ని చూసి ఎక్కువగా సంతోషిస్తున్నారా? ఎవరు ఎక్కువగా సంతోషిస్తున్నారు? మీరు ఎంత శ్రేష్టాత్మలు అంటే మీ యొక్క ప్రతి కర్మ చరిత్ర రూపంలో మహిమ చేయబడుతుంది. ప్రతి చరిత్రకు ఇప్పటి వరకు పూజ కూడా జరుగుతుంది. ఇప్పటి వరకు కూడా భక్తులు దర్శనీయమూర్తులైన మీ యొక్క ఒక్క సెకను దర్శనం కోసం తపిస్తున్నారు. భక్తుల తపన అనుభవం చేసుకుంటున్నారా? భక్తులను ప్రసన్నం చేసేటందుకు మనస్సులో దయ మరియు కళ్యాణ భావన వస్తుందా? భక్తులను ప్రసన్నం చేసుకునే సాధనం ఏమిటో తెలుసా? దేవతలైన మీ ద్వారా భక్తులు ఏ ప్రాప్తి యొక్క కోరికతో ఉన్నారా తెలుసా? భక్తులకు సర్వప్రాప్తులు ఇచ్చే ఆధారం - భక్తుల భావన. భక్తులకు సర్వ ప్రాప్తులు ఇచ్చే ఆధారం - మీ యొక్క ఇచ్ఛామాత్రం అవిద్యా స్థితి. ఎప్పుడైతే స్వయం ఇచ్ఛా మాత్రం అవిద్యాగా అవుతారో అప్పుడే ఇతరాత్మల సర్వ కోరికలు పూర్తి చేయగలరు. ఇచ్ఛా మాత్రం అవిద్యా స్థితి అంటే సంపూర్ణ శక్తిశాలి బీజరూప స్థితి. ఎప్పటివరకు మాస్టర్ బీజరూపిగా అవ్వరో బీజం లేకుండా ఆకుల నుండి ఏమీ ప్రాప్తించదు. అనేక భక్తాత్మల రూపి ఆకులు ఎండిపోయాయి, వాడిపోయాయి కనుక వాటిని మరలా మీ బీజరూప స్థితి ద్వారా శక్తుల దానం ఇవ్వండి. ఎలా అయితే జడచిత్రాల దర్శనం కోసం భక్తులు వరుసలో ఉంటున్నారో అలాగే చైతన్య ఆత్మలైన మీకు కూడా భక్తుల వరుస అనుభవం అవుతుందా? ఇప్పటి వరకు భక్తుల పిలుపు యొక్క పాటలు వినటమే మంచిగా అనిపిస్తుందా? బాప్‌దాదా విశ్వం యొక్క విహారం చేసినప్పుడు భక్తులు భ్రమించటం, పిలవటం చూస్తుంటే, వింటుంటే దయ వస్తుంది. బాప్‌దాదాయే సాక్షాత్కారం చేయించాలి మరియు భక్తులు కోరిక తీర్చాలి అని మీరు ఆలోచిస్తున్నారా? డ్రామలో పని బాబాది, పేరు పిల్లలది. పిల్లలు నిమిత్తంగా అవ్వాల్సిందే. విశ్వయజమానిగా బాబా అవుతారా లేక పిల్లలు అవుతారా? ప్రజలు మీకు తయారవుతారా లేక బాబాకి తయారవుతారా? పూజ్యులుగా అయ్యేవారికే ప్రజలు తయారవుతారు తర్వాత వారే భక్తులుగా అవుతారు కనుక మీ ప్రజలకు

Created by Universal Document Converter

మరియు భక్తులకు ఇప్పుడు కూడా నిమిత్తంగా అయ్యి శాంతి మరియు శక్తి యొక్క వరదానం ఇవ్వండి. ఎలా అయితే బాబా పిల్లలైన మీ ముందు ప్రత్యక్షం అయ్యారో అలాగే ఇప్పుడు ఇష్టదేవతలైన మీరు మీ భక్తుల ముందు ప్రత్యక్షం అవ్వండి. దేవత లేదా దేవి అంటే ఇచ్చేవారు. విదాత పిల్లలు విదాతలుగా అవ్వండి. మీ ప్రకాశ కిరీటం కనిపిస్తుందా? రత్నజడిత కిరీటం ఈ ప్రకాశ కిరీటం ముందు గొప్పేమీ కాదు. ఎంతెంతగా సంకల్పం, మాట, కర్మలో పవిత్రతను ధారణ చేస్తూ ఉంటారో అంతగా ఈ ప్రకాశ కిరీటం స్పష్టం అవుతూ ఉంటుంది. బాప్‌దాదా నెంబర్‌వారీగా పిల్లలందరి కిరీటాన్ని చూస్తున్నారు. ఎలా అయితే భవిష్యత్తులో రాజ్యకిరీటం నెంబర్‌వారీగా ఉంటుందో అలాగే ఇక్కడ కూడా నెంబర్‌వారీగా ఉంటుంది. మీ నెంబర్ తెలుసుకుంటున్నారా? చిన్న కిరీటమా లేక పెద్ద కిరీటమా? కిరీటం అందరికి ఉంది. ఎప్పటి నుండి బాబాకి పిల్లలుగా అయ్యారో, పవిత్రత యొక్క ప్రతిజ్ఞ చేసారో దానికి బదులుగా అప్పటి నుండి కిరీటం అయితే లభించింది. సర్వశక్తివంతుని పిల్లలుగా అవ్వటం ద్వారా అంటే అలౌకిక జన్మ తీసుకుంటూనే కిరీటం, సింహాసనం మరియు తిలకం జన్మసిద్ధ అధికార రూపంలో లబిస్తాయి. ఇలా మెరుస్తూ ఉండే మీ భాగ్యసితారను చూసుకుంటున్నారా? సదా మీ యొక్క భాగ్యం మరియు భాగ్యవిధాత యొక్క గుణాలు మహిమ చేస్తూ ఉంటే సదా గుణ సంపన్నంగా అయిపోతారు. మీ బలహీనతల యొక్క గుణాలను పాడకండి, భాగ్యం యొక్క గుణాలను పాడుతూ ఉండండి. ప్రశ్నలకు అతీతంగా ప్రసన్నచిత్తంగా ఉండండి. ఏమి చేయము? ఎలా చేయము? అని ఎప్పటి వరకు స్వయం గురించి ప్రశ్నలు ఉంటాయో అంత వరకు ఇతరులను ప్రసన్నం చేయలేరు. అర్థమైందా? ఇప్పుడు స్వయం గురించి ఆలోచించకండి, భక్తుల గురించి ఎక్కువగా ఆలోచించండి. ఇప్పటి వరకు తీసుకోవాలని ఆలోచించకండి కానీ ఇవ్వాలని ఆలోచించండి. మీ గురించి ఏ కోరికలు పెట్టుకోకండి కానీ ఇతరాత్మల కోరికలను పూర్తి చేయాలని ఆలోచించండి అప్పుడు స్వయం స్వతహాగానే సంపన్నం అయిపోతారు. మంచిది.

**ఇలా సదా బాబా సమానంగా సదా సాక్షాత్కార మూర్తులకు, సర్వాత్మల కోరికలను సంపన్నం చేసేవారికి, సదా ఉన్నతోన్నతమై అధికారం యొక్క స్థితిలో స్థితులయ్యేవారికి, పవిత్రత యొక్క వ్యక్తిత్వంలో ఉండేవారికి, సదా స్వయం భాగ్యం యొక్క మహిమ చేసేవారికి, దాత సమానంగా సదా ఇచ్చేవారికి, మహాదాని, సర్వ వరదానాలతో సంపన్న వరదాని ఆత్మలకు, ఇలా మహాన్ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**



Created by Universal Document Converter